E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 22-4 - 2024 పేజీలు : 14

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఈ పత్రిక & ఛానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



# రాష్ట్ర అవతరణను తప్పు పట్టిన మోడీకి బుద్ధి చెప్పాలి

-కమ్యూనిస్టులారా కలిసి పోరాడుదాం..
- కేసీఆర్.. ప్రభుత్వాన్ని కూలగొడతావా? నీవల్ల కాదు
- ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే భవన్‌గా మార్చాం
- ఎందరో అమరవీరుల పోరాటాల గడ్డ భువనగిరి ఖిల్లా
- ఆగస్టు 15కు తప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ
- చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి : సీఎం రేవంత్‌రెడ్డి

-భువనగిరి"ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థుల బలిదానాన్ని చూసి సోనియాగాంధీ రాష్ట్ర అవతరణను చేస్తే మోడీ దాన్ని తప్పు పట్టారు. అలాంటి పార్టీకి, వ్యక్తికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. అలాగే, మేము చేసిన సేవలకు గుర్తింపుగా.. ప్రజలిచ్చిన తీర్పును కేసీఆర్ లెక్కచేయకుండా ప్రభుత్వాన్ని కూలగొడతానని మాట్లాడుతున్నారు. నల్లగొండ పోరాట వీరులైన.. కమ్యూనిస్టులారా కలిసి పోదాం.. వివరాలు 2లో



## బస్సుయాత్ర షెడ్యూల్ మార్పు

24 నుంచి కేసీఆర్ రోడ్ షోలు, కార్నర్ మీటింగులు
- మిర్యాలగూడ నుంచి సిద్దిపేట దాకా
- మే 10న ముగింపు
-బస్సు యాత్రలో ఆ మూడు అంశాలే ప్రధానం..
- బీజేపీని ఎండగట్టటం..కాంగ్రెస్‌ను నిలేయటం.. బీఆర్ఎస్సే రాష్ట్రానికి రక్ష అని చెప్పటం

హైదరాబాద్:లోక్‌సభ ఎన్నికల ప్రచార నిమిత్తం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించ తలపెట్టిన బస్సు యాత్ర షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ముందుగా అనుకున్న దానికంటే రెండు రోజులు ఆలస్యంగా ఈనెల 24 నుంచి యాత్ర ప్రారంభం కానుంది. మే 10 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ పలు జిల్లాల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు కూడా నిర్వహించనున్నారు. వివరాలు 2లో



## నేడు కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఒకే రోజు వాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై రౌస్ అవె న్యూ కోర్టులో సోమవారం విచారణ జరగనుంది. ఈ కేసులో మార్చి 15న కవితను హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతితో రెండు విడతలుగా 10 రోజులు ఈడీ కస్టడీలోకి తీసుకుని కవితను విచారించింది. వివరాలు 2లో

## రాష్ట్ర అవతరణను తప్పు పట్టిన మోడీకి బుద్ధి చెప్పాలి

కమ్యూనిస్టులారా కలిసి పోరాడుదాం..
- కేసీఆర్.. ప్రభుత్వాన్ని కూలగొడతావా? నీవల్ల కాదు
- ప్రగతి భవన్‌ను జ్యోతిరావుపూలే భవన్‌గా మార్చాం
- ఎందరో అమరవీరుల పోరాటాల గడ్డ భువనగిరి ఖిల్లా
- ఆగస్టు 15కు తప్పకుండా రూ.2లక్షల రుణమాఫీ
- చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి : సీఎం రేవంత్‌రెడ్డి

-భువనగిరి

"ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థుల బలిదానాన్ని చూసి సోనియాగాంధీ రాష్ట్ర అవతరణను చేస్తే మోడీ దాన్ని తప్పు పట్టారు. అలాంటి పార్టీకి, వ్యక్తికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. అలాగే, మేము చేసిన సేవలకు గుర్తింపుగా.. ప్రజలిచ్చిన తీర్పును కేసీఆర్ లెక్కచేయకుండా ప్రభుత్వాన్ని కూలగొడతానని మాట్లాడుతున్నారు. నల్లగొండ పోరాట వీరులైన.. కమ్యూనిస్టులారా కలిసి పోదాం.. మిమ్మల్ని అవమానించిన కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెబుదాం." అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్, మోడీలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సభలో సీఎం ప్రసంగించారు. భువనగిరి, నల్లగొండ అంటేనే పౌరుషం.. విప్లవ చైతన్యవంతులైన ప్రజల అడ్డా అని తెలిపారు. ప్రజలు పడుతున్న బాధలను చూసి చెలించి కొమరం భీమ్ ప్రారంభించిన జల్–జంగల్–జమీన్ ఆసరాగా భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటానికి కమ్యునిస్టులు నాంది పలికారని గుర్తుచేశారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, కొండా లక్ష్మణ్‌బాపూజీ లాంటివారు బానిసత్వానికి అడ్డంగా నిలబడి బాంచన్ దొర అనే నినాదానికి చరమగీతం పలికి, ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన త్యాగమూర్తుల గడ్డ అని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలను బంధ విముక్తి చేసిన యోధులను స్మరించకుండా ఉండలేమన్నారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా పేదలకు అండగా ఉండి సొంత నిధులను ఖర్చు చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ మీకు అండగా ఉన్నారని తెలిపారు. ఒకవైపు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి, జానారెడ్డి ఉన్నారని, మరో వైపు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఉన్నారని, వారి మధ్య మెజార్టీ కోసం పోటీ ఉందన్నారు.

ఆగస్టు 15కి తప్పకుండా రుణమాఫీ

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. రైతులకు వచ్చే సీజన్‌లో ధాన్యానికి రూ.500ల బోనస్ ఇస్తానని హామీ ఇచ్చారు. యాదాద్రిని యాదగిరి గుట్టగా మారుస్తామని తెలిపారు. బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలు పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని తెలిపారు.కడుపు చేత పట్టుకొని ఆటోలు నడిపిస్తున్న యువత గుట్ట పైకి రాకుండా ఆపేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తాను స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరిక మేరకు వెంటనే ఆటోలు నడిపించేందుకు అనుమతులు ఇచ్చినట్టు చెప్పారు.

కమ్యూనిస్టులారా.. కలిసి మోడీని ఓడిద్దాం

ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం), సీపీఐతో కలిసి పోదామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెళ్లి కలిశారని, తమ మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ మోడీని గద్దె దించడానికి కలిసి కృషి చేయాలని కోరారు. తాను కమ్యూనిస్టులను ఏనాడూ అవమానించలేదని, అలాంటి సంఘటనలు లేవన్నారు. కమ్యూనిస్టులను తన అవసరాల మేరకు కడుపులో తలకాయ పెట్టి, వారి సహాయం తీసుకొని కరివేపాకు లాగా తీసిపారేసిన కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. తనతోపాటు ముఖ్యమంత్రి పదవికి అన్ని అర్హతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఉన్నాయన్నారు. కేంద్ర కమిటీ తనకు ముఖ్యమంత్రి పదవి ప్రత్యేక పరిస్థితుల్లో కేటాయించిందన్నారు. సీఎం పదవిని తాను ఏనాడు గర్వంగా భావించలేదని, బాధ్యతతో నిర్వర్తిస్తున్నానని తెలిపారు. 18 గంటలు పని చేస్తూ పేదలకు అండగా ఉంటున్నానని తెలిపారు. ప్రగతి భవన్‌ను జ్యోతిరావు పూలే భవనంగా మార్చామన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను చెరబట్టి ఈ దేశంలో మోడీ విధ్వంసం సృష్టిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడాలంటే అందరమూ కలిసి పోరాడాలని కోరారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని తెలిపారు. నోట్ల రద్దు, రైతులపై నల్ల చట్టాల వంటి అంశాల్లో.. కేసీఆర్ మోడీ దగ్గర ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, సామెల్, మలిరెడ్డి రంగారెడ్డి, కొమ్మిడి ప్రతాపరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సుయాత్ర షెడ్యూల్ మార్పు



### 24 నుంచి కేసీఆర్ రోడ్ షోలు, కార్నర్ మీటింగులు

- మిర్యాలగూడ నుంచి సిద్దిపేట దాకా
- మే 10న ముగింపు
-బస్సు యాత్రలో ఆ మూడు అంశాలే ప్రధానం..
- బీజేపీని ఎండగట్టటం..కాంగ్రెస్‌ను నిలేయటం..
బీఆర్ఎస్సే రాష్ట్రానికి రక్ష అని చెప్పటం

హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల ప్రచార నిమిత్తం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించ తలపెట్టిన బస్సు యాత్ర షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ముందుగా అనుకున్న దానికంటే రెండు రోజులు ఆలస్యంగా ఈనెల 24 నుంచి యాత్ర ప్రారంభం కానుంది. మే 10 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ పలు జిల్లాల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు కూడా నిర్వహించనున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 24న సాయంత్రం 5.30 గంటలకు ఆరంభమయ్యే ఈ యాత్ర%ౌ% వచ్చేనెల 10న సాయంత్రం 6.30 గంటలకు సిద్దిపేటలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. ఈ సందర్భంగా ముఖ్యంగా మూడు అంశాలపై బీఆర్ఎస్ అధినేత ఫోకస్ చేయనున్నారు. కేంద్రంలోని బీజేపీ పదేండ్లలో తెలంగాణకు చేసిందేమిటి..? ఇచ్చిందేమిటి..? అని ఆ పార్టీని ఎండగట్టటం, అసెంబ్లీ ఎన్నికల్లో హామీనిచ్చిన ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌ను నిలేయటం, తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అనే విషయాలను ఆయన విడమరిచి చెప్పనున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీ నేతలు బాస్‌లు, కానీ బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే నిజమైన బాస్‌లనే నినాదాన్ని ఆయన ఎత్తుకోనున్నారు. వీటితోపాటు రైతు బంధు, రైతు రుణమాఫీ, ఇటీవల కురిసిన అకాల వర్షాలు, పంట నష్టం, ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోవటం, ప్రాజెక్టుల్లో నీళ్లున్నా వదలకపోవటం, కరువు పరిస్థితుల్లో ప్రభుత్వ ఉదాశీనత తదితర సమస్యలను ఆయన రోడ్ షోల ద్వారా ప్రజలకు ఏకరువు పెట్టనున్నారు. లోక్‌సభలో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలంటూ కేసీఆర్ పిలుపునివ్వనున్నారు.

## నేడు కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఒకే రోజు వాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై రౌస్ అవె న్యూ కోర్టులో సోమవారం విచారణ జరగనుంది. ఈ కేసులో మార్చి 15న కవితను హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతితో రెండు విడతలుగా 10 రోజులు ఈడీ కస్టడీలోకి తీసుకుని కవితను విచారించింది. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంలో మార్చి 26న తిహాడ్ జైలుకు తరలించారు. ఇంతలోనే సీబీఐ రంగంలోకి దిగి కవిత తిహాడ్ జైలులో ఉండగానే ఈ నెల 11న అరెస్టు చేసింది. ఈడీ కేసులో తన కుమారుడికి పరీక్షలున్నాయని, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే.. కవిత సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో ఈడీ వాదనలు వినిపించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈడీ కేసులో బెయిల్ కోసం మార్చి 26న, సీబీఐ కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15న న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. తనకు ఆరోగ్య సమస్యలున్నాయని.. జైల్లో ఉంటే అవి మరింత పెరిగి ఇబ్బందిగా మారుతుందని, తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్లలో కవిత విజ్ఞప్తి చేశారు. ఈ రెండు బెయిల్ పిటిషన్లపై సోమవారమే విచారణ జరగనుంది.

**రేపటితో ముగియనున్న కవిత కస్టడీ..**

జైల్లో ఉన్న కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కవితను ఈనెల 23న ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరు పరచనున్నారు. తొలుత ఈడీ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీ ఈనెల 23వరకు విధించగా.. ఈ నెల 11న జైల్లోనే కవితను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. దీంతో ఈ నెల 15న కవితను మరోసారి కోర్టులో సీబీఐ




ప్రవేశపెట్టింది. సీబీఐ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 23 వరకు విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు చెప్పింది. సీబీఐ, ఈడీల రెండు కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతోనే ముగియనుంది. కవిత బెయిల్ పి టిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరిస్తే.. 23న ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించే అవకాశం ఉంది. బెయిల్‌ను ట్రయల్ కోర్టు తిరస్కరిస్తే కవిత పై కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంది.

# మెదక్‌లో సీన్ మారేనా...!

25 ఏండ్లుగా కాంగ్రేసేతర పార్టీలదే హవా
- బోణీకొట్టేందుకు కాంగ్రెస్ వ్యూహ రచన
%-% 1980లో ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం 1999 నుంచి గెలవని కాంగ్రెస్
- బీజేపీ ఒక సారి, బీఆర్ఎస్ ఐదు సార్లు గెలుపు
- మెదక్‌లో సీఎం వర్సెస్ మాజీ సీఎం
- స్వయంగా ప్రచారంలో పాల్గొంటున్న ఇద్దరు నేతలు

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి




మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాతికేండ్లుగా కాంగ్రేసేతర పార్టీల హవానే నడుస్తోంది. ఒక సారి బీజేపీ, ఐదు సార్లు బీఆర్ఎస్ గెలిచాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీనే అధిక సార్లు గెలిచింది. 1980లో ఇందిరాగాంధీ మెదక్ నుంచి ఎంపీగా గెలిచి దేశ ప్రధాని అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్, ఆలె నరేందర్, విజయశాంతి లాంటి ఉద్దండులు మెదక్ ఎంపీగా గెలిచారు. ఈ పాతికేండ్ల అపజయాల నుంచి బయటపడి గెటలిచి తీరాలన్న కసితో ప్రస్తుతం కాంగ్రెస్ ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక వ్యూహ రచన చేస్తూ ప్రజాదరణ ఉన్న బీసీ అభ్యర్థిని పోటీకి దించారు. తానే ఎన్నికల ప్లాన్ రచిస్తూ నేరుగా ప్రచార రంగంలోకి దిగారు. బీఆర్ఎస్ సైతం డబుల్ హ్యాట్రిక్ కోసం కేసీఆర్, హరీశ్‌రావు స్వయంగా రంగంలోకి దిగారు. మెతుకు సీమ ఓటర్ల తీర్పు ఎటువైపో వేచి చూడాలి. మెదక్ లోక్‌సభకు జరిగిన ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే.. పాతికేండ్లుగా ఇక్కడ కాంగ్రెస్ బోని కొట్టలేక పోయింది. అంతకు ముందు కాంగ్రెస్ గాలే వీచింది. గత నాలుగు సాధారణ ఎన్నికలతో పాటు ఒక ఉప ఎన్నిక జరుగగా వరుసగా బీఆర్ఎస్ గెలుస్తూ వచ్చింది. 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర, 2009లో విజయశాంతి గెలిచారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కేసీఆర్ మెదక్ పార్లమెంట్‌కు పోటీ చేసి గెలిచారు. కేసీఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచారు. 2019 ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్‌రెడ్డి రెండో సారి ఎంపీ అయ్యారు. బీఆర్ఎస్ డబుల్ హ్యాట్రిక్ కోసం మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని పోటీకి దించింది. ఆయన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బాగా పరిచయాలున్న వ్యక్తి కావడం, ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండటంతో ప్రచారంలో ముందున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. కానీ ఈ సారి కాంగ్రెస్ మెదక్‌లో ఖాతా తెరవాలని చూస్తోంది. మెదక్ పరిధిలో ఉన్న సంగారెడ్డి, పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కరే ఎమ్మెల్యే ఉన్నప్పటికీ అమలు చేసిన పథకాలపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సామాజికత కూడా కలిసొస్తుందని భావిస్తోంది. రెండున్నర దశాబ్దాల నుంచి గెలవలేకపోయిన కాంగ్రెస్ ఈ సారి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కచ్చితంగా గెలిచి తీరాలన్నట్టు పనిచేస్తోంది. రేవంత్‌రెడ్డి తనదైన వ్యూహాలతో బీఆర్ఎస్, బీజేపీలను పక్కకు నెట్టి గెల్చుకుంటామని ధీమాలో ఉన్నారు. బీజేపీ కూడా పోటీ చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్యే పోటీ జరగనుంది.

సీఎం వర్సెస్ మాజీ సీఎం

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభ్యర్థుల మధ్య పోటీ కంటే సీఎం రేవంత్‌రెడ్డి వర్సెస్ మాజీ సీఎం కేసీఆర్ అన్నట్లుగా కనిపిస్తోంది. వ్యూహ ప్రతివ్యూహాలతో రాటుదేలిన ఆ ఇద్దరూ మెదక్ సీటును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కేసీఆర్ సొంత ఇలాకైన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గెల్చుకునేందుకు గులాబీ దళపతి రంగంలోకి దిగారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఎన్నికల బాధ్యతలు అప్పజెప్పడమే కాకుండా తాను సైతం ఎన్నికల ప్రచారంలోకి వస్తున్నారు. ఈ నెల 16న అందరి కంటే ముందే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంచనాలకు మించి జనాలు సభకు హాజరుకావడంతో క్యాడర్‌లో జోష్‌ను పెంచేలా కేసీఆర్ ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. లిల్లీపుట్‌గాళ్లంటూ హేళన చేశారు. కరెంట్ కోతలు, ఎండిన పంటలు, వడ్ల కొనుగోలు వంటి అంశాలను ఎన్నికల ఎజెండా చేయగలి గారు. మరో పక్క కేసీఆర్‌ను ఢ కొనేలా సీఎం రేవంత్‌రెడ్డి సైతం మెదక్‌లో దూకుడు పెంచారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 20న రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ర్యాలీ, సభలో పాల్గొని కేసీఆర్, హరీశ్‌రావు వైఫల్యాన్ని ఎండగట్టారు. మంత్రి కొండా సురేఖను నియోజకవర్గ ఇన్‌చార్జిగా పెట్టి మైనంపల్లి హనుమంతరావుకు సిద్దిపేట బాధ్యతలు అప్పజెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు ఎత్తులను చిత్తు చేసేలా పావులు కదుపుతున్నారు. మెదక్‌లో రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఇద్దరూ అభ్యర్థుల కంటే ఎక్కువగా పట్టించుకోవడం విశేషం.

ఆరుగురు ఎమ్మెల్యేలు.. ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు

మెదక్ పరిధిలో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుండటంతో బీఆర్ఎస్‌లో ధీమా కనిపిస్తోంది. ఎమ్మెల్యేల బలంతో పాటు ట్రబుల్ షూటర్‌గా పేరొందిన హరీశ్‌రావు, రాజకీయ చతురత కల్గిన కేసీఆర్ ఇద్దరిదీ మెదక్ పార్లమెంట్ సొంత ఇలాకా కావడంతో క్యాడర్‌లో జోష్ పెరిగింది. పైగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల కంటే బీఆర్ఎస్ అభ్యర్థులకే రెండు లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. అంటే రెండు లక్షల ఓట్ల అదనపు బలంగా బీఆర్ఎస్ భావిస్తుంది.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ బలం

సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాటజీ, మంత్రుల ప్లానింగ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలే కాంగ్రెస్‌కు బలంగా కనిపిస్తున్నాయి. ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచడం వంటి పథకాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ ఆశిస్తోంది. ఆగస్టు 15 లోపు రూ. రెండు లక్షల రుణమాఫీ, ఖరీఫ్ నుంచి బోనస్ అమలు చేస్తామన్న రేవంత్‌రెడ్డి ప్రకటన కూడా రైతాంగంలో సానుకూలత తెస్తుందని అనుకుంటున్నారు.

కాగా, ముదిరాజ్ ఓట్లు అధికంగా ఉన్న మెదక్‌లో నీలం మధుకు కలిసొస్తుందో లేదో చూడాలి.

## బిజెపి గెలుపుతోనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం :

### మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్


ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం :



పెద్దపెల్లి ఎంపీగా బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ యొక్క కమలం పువ్వు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని, గెలుపుతోనే సింగరేణి సమస్యలు పరిష్కారం రావడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికలలో మోదీని మూడవసారి ప్రధానమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ విద్యార్థి మృతి

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట



అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో ఈరోజు

అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో ఈరోజు హుజురాబాద్ కు చెందిన ముక్క నివేష్ (20) మృతి చెందాడు. మృతుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణ మూర్తి మనువడు. డాక్టర్ నవీన్,స్వాతి ల కుమారుడు. వివరాల్లోకి వెళితే ముక్కనివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చేయడానికి అరిజోనా రాష్ట్రం లోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ లో జాయిన్ అయ్యాడు.ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చేస్తున్నాడు.ఈరోజు కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్ తో పాటుగా తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్,స్వాతి లు తెలిపారు. కాగా సంఘటన పై అరిజోనా పోలీసులు సమాచారం అందించడంతో తదుపరి చర్యల కోసం ముక్క డాక్టర్ల అభిమానులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పోలీసులు 00026879/2024 ద్వారా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న 127 వ వార అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం – అన్నదానం – 127 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీర్తిశేషులు శ్రీ చుక్కబొట్ల ఆంజనేయులు గారి జ్ఞాపకార్థం, వారి కుమారుడు చుక్కబొట్ల విజయ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు పంపిన 4,000 /– వితరణతో. చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ విధంగా పేదల సంక్షేమం కోసం అండగా నిలబడడం, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు చుక్కబొట్ల విజయ్ కుమార్ మరియు చుక్కబొట్ల కృష్ణ, సొల్లంగి నాగేశ్వరరావు, ముమ్మనేని అరవింద్, పరిటాల రమణ, మర్ల ప్రసాద్ మాష్టారు, కొంగూరు నర్సింహారావు మాష్టారు , కొమరవరపు రవి, దొడ్డ ప్రభుదాస్, మర్ల రాజా,బూహ్యవరపు ప్రతాప్ పరిశుద్ధం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని తొలగించిన అధికారులు.

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి





చర్ల మండల పరిధిలోని తేగడ గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ ని ఇటీవల కాలంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల నాయకత్వం సందర్శించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తెగడ గ్రామం ప్రైమరి స్కూల్లో ఒక పెద్ద వృక్షం పూర్తిస్థాయిలో ఎండిపోయి విద్యార్థులు వాడుతున్న బాత్రూం వైపు పూర్తిగా ఒరిగిపోవడం కారణంగా ఆ చెట్టును తక్షణమే తొలగించాలని పిల్లల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని ఇటీవల కాలంలోనే ఈ సమస్యను స్థానిక అధికారులు దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన అన్నారు. తక్షణమే అధికారులు నిర్లక్ష్యం వహించకుండా స్పందించి విద్యార్థుల పట్ల స్కూలు సిబ్బంది పట్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి ఆ ఒరిగిపోయిన ఎండిపోయిన చెట్టును తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని తొలగించి చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించినటువంటి అధికారులకు మా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరఫున పేరుపేరునా విప్లవ అభివందనాలు తెలుపుకుంటున్నామని ఆయన అన్నారు. మాస్ లైన్ పార్టీ నాయకత్వం ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# ఐపీఎల్ టికెట్స్ బ్లాక్ లో అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కోర్సా రామకృష్ణ డిమాండ్**

ప్రజా గొంతుక ఏప్రిల్ 21 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఐపీఎల్ క్రికెట్ టికెట్స్ అమ్ముకుంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డ్ హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,హెచ్.సీ.ఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరపాలని,ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కోర్సా రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హెచ్ సి ఎ,సన్ రైజర్స్ యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటన చేస్తూ.ఈ సందర్భంగా వివరిస్తూ హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్ల విక్రయాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని.ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25 న సన్ రైజర్స్ హైదరాబాద్ ఎస్ ఆర్ హెచ్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్ సి బి జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని,ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని.అయితే టికెట్లను పేటిఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని అనడం హాస్యాస్పదం అన్నారు.దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలు క్రీడా అభిమానులకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై,చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ల సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు.అమ్మకాలు ప్రారంభించిన కొన్ని క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయని నిర్వాహకులు చేసిన ప్రకటన పూర్తి అర్థ రహితమని,హెచ్.సీ.ఏ,సన్ రైజర్స్ యాజమాన్యాలు టికెట్లను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు.కాగా,ఐపీఎల్ టికెట్ల విక్రయానికి సంబంధించిన ఐపిఎల్ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ తో పాటు హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.ఏ నగరంలో లేని విధంగా ఒక్క హైదరాబాద్ లోనే ఇలాంటి పరిస్థితి ఉందని,ఐపీఎల్ కు ఆతిథ్యం ఇస్తున్న ఇతర వేదికల్లో టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కనిపిస్తుందని.హైదరాబాద్లో ఏ మ్యాచ్ జరిగినా టికెట్లను బ్లాక్లో అమ్ముకోవడం కార్పొరేట్ వ్యాపారంగా మారిందని,ఎన్ని పాలక కమిటీలు మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రాలేదని వారు ధ్వజమెత్తారు.స్టేడియం ముందు పోలీసులు చూస్తుండగానే వందల రూపాయల టికెట్ ధరను వేలల్లో అమ్ముకుంటున్నారని.హెచ్.సీ.ఏ బోర్డ్,సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్టపోతున్నారని అన్నారు.తక్షణమే బోర్డ్ టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్లో పొందుపరచాలని,లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వ్యాపారంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని,ప్రభుత్వం జోక్యం చేసుకుని,టికెట్ల అక్రమ దందాపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.




# ఉద్యమ కాలం నాటి కేసీఆర్ ను మళ్ళీ చూస్తారు

పార్లమెంట్ ఎన్నికల్లో 12 సీట్లు బిఆర్ఎస్ విజయం ఖాయం

బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**



బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మర్రిగూడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరే వారు పార్టీలను అడ్డుపెట్టుకొని ఆస్తుల కోసం, అక్రమ సంపాదన కోసమే పార్టీలు మారుతున్నారు. ఇలాంటి వారివల్ల బిఆర్ఎస్ పార్టీకి ఒరిగేదేమీ లేదన్నారు. పార్టీ అధికారంలో లేదన్నంత మాత్రాన ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి తెలంగాణ తెచ్చి, కోట్లాది కార్యకర్తలను కలిగిన మా పార్టీ బిఆర్ఎస్ పార్టీ. ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూటాకపు మాటల హామీలతో అధికారం వచ్చి, ప్రతిపక్ష బిఆర్ఎస్ పై విరుచుకుపడడంతోనే కాలయాపన చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలు అడగకుండా, రోజుకో కొత్త విషయం తెచ్చి కేసీఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీ మీద రుద్దుతున్నారు. రైతులకిచ్చిన హామీలు మర్చిపోయారు. కనీసం నిరంతర కరంటు, సాగుకు నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తుంది, దీంతో ఎండాల్సినంత వరి ఎండిపోయింది. పండిన పంట అమ్మకానికి దిక్కులేకుండా పోయింది. రైతు కోసం శాపంగా మారే తరుణం వచ్చేసింది. కేసిఆర్ అధికారంలో వుంటే సమస్యలు వుండేవి కాదన్న ప్రజలలో చర్చ మొదల్కొంది. పల్లెల్లో, పట్నాలలో ఎటు చూసిన మళ్ళీ కారుకు అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. తెలంగాణ సారు, సారు అని కేసిఆర్‌ను కలవరిస్తోంది. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 12 పార్లమెంట్ సీట్లు గెలవడం ఖాయం అని అన్నారు.

# సబ్- ఇన్ స్పెక్టర్ ఎండి. యాకూబ్ మానవత్వం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

**141 బెటాలియన్ యూనిట్ హెచ్ క్యూఆర్ఎస్ సమీపంలోని పురుషోత్తపట్నం గ్రామం వద్ద, తాటుకులగూడెం నివాసి శివ అనే పౌరుడు, 35 సంవత్సరాలు, అతని మోటారు సైకిల్తో పాటు రోడ్డు పక్కన తీవ్రంగా గాయపడిన స్థితిలో కనిపించాడు. 141 బెటాలియన్, సిఆర్పిఎఫ్ సబ్- ఇన్ స్పెక్టర్ ఎండి. యాకూబ్ అతనిని గమనించి వెంటనే హెడ్ క్వార్టర్ కి సమాచారం అందించారు మరియు 141 బెటాలియన్, సిఆర్ పి ఎఫ్ అంబులెన్స్ మరియు గాయపడిన వ్యక్తిని ఏరియా గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి, భద్రాచలం, డ్యూటీలో ఉన్న వైద్యులు క్షతగాత్రుడి కి. వైద్యం అందించారు.అంబులెన్స్ డ్రైవర్ కానిస్టేబుల్ కజేంద్రన్తో పాటు 141 బిఎన్, సిఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి. యాకూబ్ తీసుకున్న సమయానుకూల చురుకైన చొరవ కారణంగా, ఒక విలువైన ప్రాణం రక్షించబడింది మరియు తద్వారా మొత్తంగా 141 బిఎన్, సిఆర్పిఎఫ్ మరియు బలగం యొక్క ఇమేజ్ను మెరుగుపరిచింది. అటువంటి పరిస్థితిలో సిఆర్పిఎఫ్ వేగవంతమైన మరియు సమన్వయంతో కూడిన ప్రతిస్పందన కు అభినందించాల్సిందే.**





## ఆలయ ధ్వజ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కి ఆహ్వానం



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.త్రిపురారం మండల కేంద్రంలో

త్రిపురారం మండలం,కొణతాల పల్లి గ్రామంలోఈనెల 22,23,24 తేదీలలో

శ్రీ సీతారమా సమేత లక్ష్మణ ఆంజనేయ, ద్వార పాలకుల ధ్వజ ప్రతిష్ట పూజ మహొత్సవానికి హాజరుకావాలని.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ని మరియు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నుహాజరు కావాలని

కొణతాల పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జొన్నల గడ్డ వెంకట్ రెడ్డి మరియు గ్రామస్తులు,దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి,ఆహ్వానించారు.ఇట్టి కార్యక్రమంలో.మాజీ మార్కెట్ చైర్మన్ జానయ్య,రైతు బంధు సమితి నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ,మండల మహిళ ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు వెళ్లిన తలసేమియా వ్యాధిగ్రస్తులు



ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం :

మంచిర్యాల జిల్లాలోని ఆరుగురు తలసేమియా వ్యాధిగ్రస్తులు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్యం కోసం ఆదివారం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. వారికి సంకలప్ ఫౌండేషన్ సహకారంతో భగవాన్ మహావీర్ జెన్ హాస్పిటల్ లో బోన్ మారో మార్పిడి ముందస్తు వైద్య పరీక్షలు చేయనున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి వచ్చిన వారు ఆందోళన చందవద్దని అని ఆయన కోరారు.

## ఒక్షిత్ ఎంక్లేవ్ లో "శ్రీ అతిథి కిచెన్ హెూటల్" ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి ఒక్షిత్ ఎంక్లేవ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అతిథి కిచెన్ హెూటల్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గణేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి , రవీందర్ , వేణు వల్లపు , ప్రసాద్ , అలీ భాయ్, సురేందర్, కృష్ణా గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా అనుముల గ్రామం లో ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల ఏడుకొండలు - నాగమణి కుమార్తె చి"పూజిత ప్రధానం కార్యక్రమంలో పాల్గొని పూజిత ని ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

వారితో పాటు మున్నూరు కాపు సంఘం జిల్లా ఉప అధ్యక్షులు తుమ్మరగోటి రమేష్, పిట్టల సాయి, పిట్టల శివ, రావుల రాంబాబు (పరల్స్) మోకారాల అనిల్, పిట్టల విజయ్, పొట్టిపాక కళ్యాణ్ గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ





ప్రజా గొంతుక ప్రతినిధి

నక్కల లింగారెడ్డి అనుముల మండలంనల్లగొండ జిల్లా

నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా పట్టణంశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్స్ నందు.. హాలియా మున్సిపాలిటీ, 7వ వార్డ్(అనుముల) బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జి కేసాబోయిన దుర్గారావు కుమారుడు కార్తీక్ - పూజా ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,9వ వార్డ్ ఇంచార్జి మాతంగి కాశయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూపల్లి నరసింహులు పోరాటానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది



మాదిగలను అనగా తొక్కాలని చూస్తున్న పార్టీలకు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

పార్టీలకతీతంగా పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను గెలిపించుకోవాలి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలేష్ మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:

మాజీ మంత్రి వర్యులు మాదిగ జాతి ముద్దు బిడ్డ మోత్కూపల్లి నరసింహులు అమీర్పేట్ వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ మోత్కుపల్లి నరసింహును హాస్పిటల్ లో పరామర్శించి ఆయన త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎస్ సి రిజర్వుడు స్థానాలు ఉన్న మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక ఎంపీ టికెట్ కూడా కేటాయించకపోవడంతో ఆయన ఒక్కరోజు దీక్ష చేయడంతో ఆరోగ్యం క్షిణించడంతో అమీర్పేట్ వెల్ నెస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు,ఆయన పోరాటానికి తెలంగాణ మాదిగ యువతరం మద్దతు ఎప్పుడు ఉంటుందని అన్నారు,మాదిగ సమాజాన్ని మేల్కొల్పాడనికి మోత్కుపల్లి తో పాటు మాదిగ నాయకులు ఉద్యమిస్తాము అని ఆయన తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణ మాదిగ సమాజానికి న్యాయం చేయాలని అన్నారు,అదేవిధంగా అమీర్పేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న,మోత్కుపల్లిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించాలని అన్నారు,పెద్దలు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు ఆలోచన విధానాన్ని ప్రభుత్వం పాటించాలని మాదిగల ఆత్మగౌరవం దెబ్బ తినే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు.

# సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ నూతన కార్యావర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం కాలనీ లో ఆదివారం డివిజన్ టీఎస్ఐఐసి కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యావర్గం ఏర్పాటు చేసుకున్నందున వారికోసం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సభ్యులను కుటుంబ సభ్యులు భారంగా కాకుండా వారితో సఖ్యతగా ప్రేమగా ఉన్నట్లయితే రేపు మన పిల్లలు కూడా మనతో ప్రేమగా ఉంటారన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ : అధ్యక్షులు భాస్కర్ రాజు, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి సాగర్, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, కె.వి సుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిల్లయ్య, జాయింట్ సెక్రెటరీ ఎస్.బసవ పున్నయ్య, సుజాత, కమిటీ సభ్యులు



వీరాచారి, షేక్ అబ్దుల్ జబ్బర్, వెంకటేశ్వరరావు, గౌరవ సభ్యులు గిరిధర్, అమ్మాజీ, సుజాత, సలహాదారులు సురేష్ బాబు, కోటి నాగేశ్వరరావు, నరసింహాచార్యులు, వెంకటరమణారెడ్డి

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రెహమాన్, సాంబశివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## నేలపోగుల హజ్రత్ సయ్యద్ అబ్బాస్ షావాళీ రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామంలోని హజ్రత్ సయ్యద్ అబ్బాస్ షావాళీ రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నాడు రాత్రి ఊరేగింపుతో సందల్ దర్గాకు సమర్పించగా శనివారం రాత్రి దీపారాధన కార్యక్రమంలో భాగంగా దర్గా ముతవాలి షబ్బీర్ గ్రామస్తులతో కలిసి దీపాలను వెలిగించి ఉర్సు ఉత్సవాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హంసాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా హాజరై రాత్రి దర్గాకు చాదర్ సమర్పించి ముతవళి షబ్బీర్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో దర్గా ముతవలి మహమ్మద్ షబ్బీర్ ఖాద్రి,నెలుట్ల మైనార్టీ నాయకులు సయ్యద్ రిజ్వాన్,యక్బుల్,పలు గ్రామాల మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన పై కళాకారుల బృందం గ్రామగ్రామాన ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 21

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో మంథని మండలం అక్కెపల్లి (సిద్దపల్లె మెయిన్ రోడ్డు) గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన బేటి బచావో బేటి పడావో పైన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగినది .ఈ కార్యక్రమములో పాల్గొన్నటువంటి కళాకారులు.జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ , కోంఢ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న రమ, కన్నూరి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సూపర్ షీ కోఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక నియామకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కో ఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక నియామకం.యువజన కాంగ్రెస్ అనుబంధ సంఘం శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ గా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పెద్దగోని మౌనికగౌడ్ నియమితులైనారు.యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త కాపుశివసేనారెడ్డి,ఆదేశానుసారం శక్తి సూపర్ షి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త విద్యారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి సహకరించిన రోడ్లు,భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు భివి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీ సురభి ద్వివేది,సయ్యద్ ఖలీద్,శక్తి సూపర్ షి జాతీయ కోఆర్డినేటర్ రిషిభార్గవికి ధన్యవాదాలుతెలియజేశారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోసం తనవంతు కృషి చేస్తాననిమౌనికతెలియజేశారు.

## పరిగి అసెంబ్లీ యువమోరా చ కన్వీనరుగా గడుసు మహిపాల్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్వీడ్ గ్రామానికి చెందిన గడుసు మహిపాల్ పరిగి అసెంబ్లీ యువమోర్చా కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

రాష్ట్ర యువ మోర్చా జనరల్ సెక్రెటరీ గణేష్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.గడుసు మహిపాల్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేయడం వల్లే తనకు అసెంబ్లీ స్థాయిలో పదవి ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బిజెపి రోజ్ రోజుకు బలోపితం అవుతుందన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు,సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, తదితరులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం రాబోయే ఎంపి ఎన్నికలలో పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేసి, చేవెళ్ల ఎంపి అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే








పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి మండల పరిధిలోని, ఇబ్రహీంపూర్ పెద్దతండలో వడగండ్ల వాన కారణంగా పంట పొలాలు దెబ్బతిన్న పంటలను పరిశీలించి జిల్లా వ్యవసాయ అధికారులకి ఫోన్ల ద్వారా సంప్రదించి నష్టపోయిన పంటను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల రూపాయలు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పరిగి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ ఆంజనేయులు సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి జాక్ రవికుమార్ ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ బాలయ్య సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి బాబా స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పరిగి అసెంబ్లీ యువమోర్చా కన్వీనర్ గా గడుసు మహిపాల్ నియామకం



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి అసెంబ్లీ యువమోర్చా కన్వీనర్ గా సాల్వీడ్ గ్రామానికి చెందిన గడుసు మహిపాల్ నియమితులయ్యారు. రాష్ట్ర యువ మోర్చా జనరల్ సెక్రెటరీ గణేష్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.గడుసు మహిపాల్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేయడం వల్లే తనకు అసెంబ్లీ స్థాయిలో పదవి ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపి రోజ్ రోజుకు బలోపితం అవుతుందన్నారు. తనపై నమ్మకంతోఈ పదవి అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓటరు అవగాహన పై కళాకారుల బృందం గ్రామగ్రామాన ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 21



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో మంథని మండలం అక్కెపల్లి (సిద్దపల్లె మెయిన్ రోడ్డు) గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన బేటి బచావో బేటి పడావో పైన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగినది .ఈ కార్యక్రమములో పాల్గొన్నటువంటి కళాకారులు.జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ , కోంఢ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న రమ, కన్నూరి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం ప్రగతి పరుగులు

-దేశానికి రక్ష మోడీ ప్రభుత్వం

- భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సన్న గెలుపు కోసం బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించారు.బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.అనంతరం ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల నిర్విరామ కృషి అంకితభావం పట్టుదల కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా ముందడుగు వేసిందని అన్నారు.గత పది ఏళ్లలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడడమే ఇందుకు నిదర్శనం అని,సబ్కా సాత్ సబ్కా వికాస్ అక్షరాల అనుచరణలో చూపెడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ భారతీయులందరికీ జీవితాల్లో మార్పు తీసుకొచ్చారన్నారు.భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా మార్చిన ఘనత నరేంద్ర మోడీదే అనడంలో అతిశయోక్తి లేదన్నారు.చంద్రుడి దక్షిణ ధ్రువం పై అడుగిడిన తొలి దేశంగా భారత్ ఘనత వహించిందని అన్నారు.వ్యవసాయం నుంచి నానో టెక్నాలజీ వరకు,మహిళా సాధికారత నుంచి మౌలిక వసతుల వరకు,గ్రామీణం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో భారతదేశం ప్రగతి పథకం పై దూసుకెళ్తుందని అన్నారు.మోడీ పాలనలో దేశం ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు.అయోధ్య రామ జన్మభూమి లో భవ్యమైన రామ మందిర నిర్మాణంలో ఐదు వందల ఏళ్ల హిందువుల ఆకాంక్ష సాకారం తో పాటు,చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లు,ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిషేధంతో ముస్లిం మహిళలకు రక్షణ,ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్,కరోనా ను అత్యంత సమర్థంగా ఎదుర్కొన్న దేశంగా కితాబు,భారతీయులందరికీ ఉచిత వ్యాక్సినేషన్ అందించిన ఘనత నరేంద్ర మోడీ దే అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద ఉచిత ఆహార భద్రత పథకంతో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ బీజేపీ తో మాత్రమే సాధ్యం అయ్యిందన్నారు.అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మన్ నిధి ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 6 వేల రూపాయలు సాయం,ఏడాదికి ప్రతి ఎకరానికి సుమారు 18000 వేల రూపాయల ఎరువులపై సబ్సిడీ,ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఐదు లక్షల ఉచిత వైద్యం,ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు,వందే భారత్ రైళ్ళు,తెలంగాణలో 2500 కిలోమీటర్లు పైగా జాతీయ రహదారుల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలు ఘనతలు చేసిన పనులు అమలులో అనేక సంక్షేమ కార్యక్రమాలు మరెన్నో ఉన్నాయని అన్నారు.దేశం సాధించిన అభివృద్ధి వేగంగా మరింత ముందుకు కొనసాగాలంటే ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని,మోడీ ప్రధాని కావాలంటే భువనగిరి పార్లమెంట్



బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు,నర్మెట్ట బూత్ అధ్యక్షులు ముదికొండ ప్రభాకర్,గంగం గాల్ రెడ్డి,శంకరయ్య,శివ మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనగామ రూరల్ పరిధిలో......**

మండలం లోని పెంబర్తి,పెద్దపహాడ్, పసరమడ్ల,అడవి కేశవపురం,వడ్లకొండ గ్రామాలలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కేంద్రం లో మరో మారు మోడీ ప్రభుత్వం ఉంటేనే సుస్థిర పాలన సాధ్యం అని బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మొర్చా జిల్లా అధ్యక్షుడు బా రామ్ కోటి,నామాల మహేందర్ గౌడ్,బండ శ్రీనివాస్,బండ మల్లిఖార్జున్,శ్రీమన్నారాయణ,బిజ్జ రమేష్,గణేష్ గౌడ్,చింతపండు వెంకటేష్,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు






## -పాల్గొన్న పలు పార్టీల నాయకులు, నేతలు, పలువురు జర్నలిస్టు లు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ మేకల శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ జర్నలిస్ట్ రెడ్డబోయిన హరి, బచ్చన్నపేట రిజిస్ట్రేషన్( 272/2023) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, సీనియర్ జర్నలిస్ట్ చింతల మధుకృష్ణ ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప, మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రజలకు వారిదిగా ఉండే జర్నలిస్టులలో ముఖ్య వ్యక్తి మేకల శ్రీనివాస్ రెడ్డి అని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు




నాయకులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించుకుందాం..

-భారీ వాహనాల్లో తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం





చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరిలో నామినేషన్ వేస్తున్న సందర్భంగాజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ నాయకులు, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిఆధ్వర్యంలోభువననగిరిలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి భారీ ర్యాలీ కార్యక్రమానికి బచ్చన్నపేట మండల కేంద్రం నుండి డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి సుమారు 100 వాహనాల లో కార్యకర్తలు వెళ్తున్న వాహనాలకు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు,

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసారి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలన్నీ ప్రజలకు సంతోషకరంగా ఉన్నాయని అన్నారు. అని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, త్వరలో రైతులకు రుణమాఫీ అమలు పరుస్తామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇది ప్రజల ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించుకుంటారని అన్నారు, త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపిటిసి ఎండి మసూద్ ,బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, మట్టి బాలరాజు, మేకల రాజు, మండల ఉపాధ్యక్షులు, గార్లపాటి మహిపాల్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్ ,ఇజ్జగిరి రాములు, చల్లా సురేందర్ రెడ్డి, జంగిలి స్వామి, జంగిటి నరేష్, కర్రె నరేష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం /హాలియా

నల్లగొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మహేశ్వరపు లక్ష్మీనరసింహ్మా - విజయ కుమారులు చి" చరణ్ సాయి, హేమ సాయిల పంచెకట్టు మహోత్సవ కార్యక్రమం కోటమైసమ్మ శ్రీకళ ఫంక్షన్ హాల్ నందు జరిగినది, అట్టి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్రృమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద్రాల వెంకన్న యాదవ్, మెండే వెంకన్న యాదవ్, గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి,శేఖర్ గౌడ్, పరాల్స్ రావుల రాంబాబు, మెకారాల అనిల్, నాగనగండ్ల సందీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



వనపర్తి మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్ బాధ్యతలు ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆధ్వరంలో మున్సిపల్ చైర్మన్ గా పుట్టపాక మహేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ గా పాకనాటి కృష్ణ యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు. శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో సత్కరించి వారి వారి చాంబర్ లో సీటుపై కూర్చోబెట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటేష్. 19 వ వార్డు కౌన్సిలర్ సుగురీ చంద్రకళ భర్త ఎల్ఐసి కృష్ణ యాదవ్ వనపర్తి మండల ఎంపీపీ కిచ్చా రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త నాయకులు లక్కకుల సతీష్. రహీం. తదితరులు ఉన్నారు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి




మీసాల లక్ష్మీ నివాస్ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజా గొంతుక:తెలంగాణ బ్యూరో

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో:ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ ) అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్లి అన్నారు. ఆదివారం శ్రీనివాస కాలనీలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులతో పాటు ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు. యువకులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రలోభాలకు ఓటర్లు ప్రభావితమైతున్నారని ఫలితంగా అర్హులైన వారిని ఎన్నుకోవడం లేదన్నారు ప్రతి ఒక్కరు తమ ధర్మాన్ని గుర్తించేలా విద్యావంతులు ఓటర్లలో చైతన్యం తేవాలన్నారు .ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ మాట్లాడడం జరిగింది. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్ , మహి పాల్ రెడ్డి, ఆదర్శ్, శ్రీశైలం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సూపర్ షీ కోఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక నియామకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కో ఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక నియామకం.యువజన కాంగ్రెస్ అనుబంధ సంఘం శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ గా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పెద్దగోని మౌనికగౌడ్ నియమితులైనారు.యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త కాపుశివసేనారెడ్డి,ఆదేశానుసారం శక్తి సూపర్ షి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త విద్యారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి సహకరించిన రోడ్లు,భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డివెంకటట్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు భివి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి ద్వివేది,సయ్యద్ ఖలీద్,శక్తి సూపర్ షి జాతీయ కోఆర్డినేటర్ రిషిభార్గవికి ధన్యవాదాలుతెలియజేశారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలకిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని మౌనికతెలియజేశారు.

# భువనగిరిలో భారీ మెజారిటీతో గెలుస్తాం.





**భువనగిరి గడ్డపై గర్జించిన సీఎం రేవంత్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భువనగిరి గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు భువనగిరిలో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థికి డిపాజిట్ రాదని ఆయనది నాలుగవ స్థానమేనని ముఖ్యమంత్రి అన్నారు. బహిరంగ సభకు జనం తండోపతండాలుగా రావడం చూస్తుంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి మూడు లక్షల మెజారిటీతో.గెలుపు.ఖాయమని అన్నారు రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలను గెలిచి తీరుతామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి . జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ. విప్. బీర్ల ఐలయ్య. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జిల్లా శాసనసభ్యులు వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు, ఏప్రిల్ 21 :

ములుగు జిల్లాలోని జాకారం సమీపంలో, ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు, కమిటీ సభ్యులు, లారీ ఓనర్స్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, ములుగు పట్టణంలో లారీ ఓనర్స్ కు లారీలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులను ఎదురు కునేవారిమని, అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా సొంత స్థలం ఏర్పాటు చేసు కుని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందనీ తెలిపారు. భవన నిర్మాణానికి సహక రించిన జిల్లా లారీ ఓనర్స్ అందరికీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఓనర్స్ అందరూ సహకరించా లని రాజు కోరారు. ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు కోనేరు చంద్రశేఖర్, ఉపా ధ్యక్షులు షేక్ ఖాజా పాషా, జనరల్ సెక్రెటరీ సుంకర రంగ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మాచారి, సయ్యద్ కుతుబుద్దీన్, బద్దం దామోదర్ రెడ్డి, హరికృష్ణపు కరుణాకర్, సహాయ కమిటీ కోడే రాంబాబు, తుమ్మ సంజీవరెడ్డి, ఎడవల్లి వెంకటరెడ్డి, ఎర్రం



సమ్మయ్య, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

## లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

ఛత్తీస్గడ్ రాష్ట్రం కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ-ఛత్తీస్గడ్ సరిహద్దు గ్రామాలైన డోకుపాడు మరియు పుట్టపాడు గ్రామాల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో మిలీషియా డెప్యూటి కమాండర్ మరియు కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ ఆర్పిఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా మరియు కమిటీ సభ్యుల వివరాలురవ్వ సన్న, తండ్రి:మంగా, 31సం.లు, మిలీషియా సభ్యుడు,. డోకుపాడు ముసికి సన్న శ్రీను, తండ్రి: రామ, 30 సం.లు, మిలీషియా సభ్యుడు, డోకుపాడు . మడకం జోగా, తండ్రి కుమ్మ, 45 సం.లు, కమిటీ సభ్యుడు, డోకుపాడు. కోవాసి మంగ, తండ్రి: బుద్ర, 28 సం.లు మిలీషియా సభ్యుడు, డోకుపాడు. రవ్వ లక్క, తండ్రి: సోమ, 35 సం.లు, కమిటీ సభ్యుడు, డోకుపాడు..కర్ణం పొజ్జా,, తండ్రి: గంగా, మిలీషియా డెప్యూటి కమాండర్ పుట్టపాడు.పోలీస్ అధికారుల సమక్షంలో లొంగిపోయిన పై ఆరుగురు గత కొన్ని సంవత్సరాలుగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా మరియు కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. లొంగిపోయే దళ సభ్యులకు మిలీషియా సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి భద్రాచలం పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో

పరితోష్ పంకజ్ ఐపిఎస్.రితేష్ ఠాకూర్ కమాండెంట్,.కమల్ వీర్ యాదవ్,ఇన్ కమాండెంట్, ఇన్ కమాండెంట్, రేవతి అర్జునన్, %ూంర్% కమాండెంట్, %దీ%. అశోక్, %జ×ూ%.రాజు వర్మ, %జ×% చర్ల.%్లూ%గణేశ్, %ూ×% దుమ్ముగూడెం తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ని గెలిపిద్దాం..!

**-డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బెజాడి బీరప్ప**

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.




మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ని గెలిపిద్దాం అనిడోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బెజాడి బీరప్పఅన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు మరియు డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ బేజాడి బీరప్ప మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావాలంటే బచ్చన్నపేట మండలంలోని ప్రతి బూత్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద ప్రతి ఒక్క ఓటర్ మహాశయుడు గల్లీలో ఓటేస్తే ఢిల్లీలో మోడీ వస్తాడు బిజెపి గ్రామాలకు ఏం చేసింది అని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఒకసారి ఉదాహరణకు ఇవి చూడండి. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం వ్యక్తిగత మరుగుదొడ్లు వీధి దీపాలు చెత్త సేకరణ గ్రామీణ ఉపాధి హామీ,గ్రామాల లో సి .సి రోడ్లు,రైతు వేదిక నర్సరీ లో మొక్కల పెంపకం,బాలింతలకు పౌష్టిక హహారం స్మశానాక వాటికా దంపింగ్ యార్డ్ కరోనా వాక్సిన్ ఉజ్వల గ్యాస్ యోజన కిషన్ సమ్మాన్ యోజన,ఆయుష్మాన్ భారత్,ఈశ్రం కార్డు జన్ ధన్ ఖాతాలు అటల్ భీమా యోజన రైతులకు ఎరువులపై సబ్సిడీ,సుకన్య సమృద్ధి యోజన,నూతన గ్రామ పంచాయితీలకు బిల్డింగ్ లు గ్రామీణ సడక్ యోజన ముద్ర లోన్ పథకాలు..ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది, కార్యకర్త సోదరులు కూడా ప్రతి ఓటర్ ను కలిసి మనం చేసిన పనులు చెప్పుకుంటే చాలు , మన అభ్యర్థి నరసయ్య సార్ అత్యధిక మెజారిటీతో పార్లమెంటుకు వెళ్లడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మహిపాల్, మండల సీనియర్ పెండెం నాగేష్, సీతారాములు మరియు మండల నాయకులు గ్రామ కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత.. దుకాణ నిర్వహాకురాలు పై కేసు

**-: చట్టవిరుద్ధంగా బెల్ షాప్ లు నిర్వహిస్తే కఠిన చర్యలు**

**-: తరిగొప్పుల ఎస్సై శ్వేత**

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

మండలంలోని బొత్తల పర్రె గ్రామానికి చెందిన జెరుపుల బుజ్జి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు నిర్వహిస్తుందని నమ్మదగిన సమాచారంతో ఆదివారం ఉదయం ఎస్సై శ్వేత పోలీస్ సిబ్బందితో దాడి చేయగా ఆమె వద్ద ఐ.బి,రాయల్ స్టాగ్, ఓ.సి కోటర్లు 22 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. వాటి విలువ సుమారు 4356 రూపాయలు ఉంటుందని అన్నారు. మద్యాన్ని సీజ్ చేసి నిర్వహకురాలి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో నిబంధన విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా గొంతుక
సోమవారం 22 ఏప్రిల్ 2024

# ఫాసిజం క్యాన్సర్‌లాంటిది




-అది భావానికి సంబంధించిన అంశం
-మూఢత్వంలోకి నడిపిస్తున్న శక్తుల్ని నిలవరించాలి : ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్
- అన్యాయం స్థిర కాలం రాజ్యమేలదు
- మోడీ కూడా అంతే.. : కవి శివారెడ్డి
- జయప్రదంగా కవి గాయక సమూహగానం

**'అహంకారం తలకెత్తుకున్నాక ఈ దేశం మా సొత్తు అనే పొగరు ఎవరి కాలును నేల మీద నిలవనీయడం లేదు చూస్తుండగానే దేశం మధ్యయుగం బాట పట్టింది'**

హైదరాబాద్:ఫాసిజమనేది క్యాన్సర్‌లాంటిదనీ, అది క్రమంగా కొంచెం కొంచెంగా విస్తరిస్తుందని ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఒకటో దశ, రెండో దశ ఇలా దశలవారీగా ఉంటుందనీ, ఒక్కో సారి నాలుగో దశవరకు దాని ప్రభావం తెలీదని ఆయన చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత డాక్టర్ పసునూరి రవీందర్ అధ్యతన 'ప్రజాస్వామిక, లౌకిక, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కలం, గళం ఎత్తుదాం' అనే అంశంపై కవి గాయక సమూహగానం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వంద మందికిపైగా కవులు, రచయితలు, గాయకులు హాజరయ్యారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు 12 సెషన్లుగా కార్యక్రమం నడిచింది. ' ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ, విజృంభించే అవకాశమున్న మనువాదం, దానికి అత్యంత బాధితులుగా ఉన్న దళితులు, స్త్రీలు, మైనారిటీలు, ఆదివాసీలు, బీసీలు, సెక్యులరిజం-రాజ్యాంగ రక్షణ, మత సామరస్యం వంటి ఎన్నో అంశాలమీద కవితా గానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామిక, లౌకిక, రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాలని ఆలోచించటమే ప్రస్తుత పరిస్థితుల్లో ఒక ప్రత్యేకతన్నారు. వాస్తవంగా రాజ్యాంగం, లౌకిక విలువలు, మనువాదం, ఫాసిజం తదితర మాటలు సృజనాత్మక సాహిత్యంలో అంతగా ఇమిడేవి కావన్నారు. కవిత్వం తన స్వభావం కాని అనేక విషయాల గురించి ఇప్పుడు మాట్లాడాల్సొస్తుందనీ, సృజించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పుడు ఫాసిజం, నియంతృత్వం గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని తెలిపారు.

ఫాసిజమనేది ఎక్కడో బయట ఉండదన్నారు. 'దాన్ని రాకుండా చేయాలి. దాన్ని ఖండించాలి. దాన్ని చంపాలి. తరిమేయాలి' అనే నినాదాలిస్తాం. కానీ..అదో దుర్మార్గమైన చట్టం కాదు, ఒక సంఘటన కాదని చెప్పారు. ఇది ఒక దుర్మార్గపు భావజాలమనే విషయాన్ని అందరూ గుర్తించాలని సూచించారు.

దాన్ని ఎదుర్కోవటమెలా? అని ఆలోసించాలని కోరారు. అది డౌన్ డౌన్ అంటే పోయేది కాదని చెప్పారు. అదోక ప్రక్రియ అన్నారు. కొంచెం కొంచెంగా క్రమంగా వస్తుందన్నారు.

దీన్ని భావజాల పరంగానే ఎదుర్కోవాలని సూచించారు. ప్రముఖ కవి శివారెడ్డి మాట్లాడుతూ అన్యాయం స్థిర కాలం రాజ్యమేలదన్నారు. అదే తరహాలో మోడీ కూడా ఎల్ల కాలం ఉండలేడన్నారు. పసునూరి రవీంద్ర మాట్లాడుతూ 'దేశం ఇప్పుడు చెరబడ్డ పక్షి' అనే శీర్షికతో కూడిన కవిత ద్వారా కవిగాయక సమూహగానాన్ని ప్రారంభించారు.అంటూ దేశంలో కొనసాగుతున్న దుర్మార్గాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. 400 సీట్లిస్తే..రాజ్యాంగాన్ని మారుస్తామంటే..మేం పాలకులనే మారుస్తామంటూ బాధితుల పక్షాన నిలబడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. మనువాదం భరత మాత బట్టలిప్పేందుకు జాగ్రత్తగా కుట్ర చేస్తున్నదని హెచ్చరించారు. మూఢత్వం, మూర?త్వంతో దేశాన్ని నడిపిస్తూ వెనక్కి తీసుకుపోతున్న నేటి తరుణంలో కవులు, రచయితలు సమూహ శక్తులుగా మారాల్సిన అవసర ముందని నొక్కి చెప్పారు.

# కల్తీ.. కల్తీ!

'కొద్దికొద్దిగా మనం కోల్పోతాం, ఆరోగ్యాన్నీ, ఆయువును, తాజా తాజాగా కనపడే ఆహార పదార్థాల మెరుపు సోయగాల వలలకు, కొద్ది కొద్దిగా మన దేహాలను విడిపోతాం' ఇది కల్తీలపై కవిత్వం పంక్తి. నిజంగా మనం కొద్ది కొద్దిగానే కోల్పోతున్నాం.



'కొద్దికొద్దిగా మనం కోల్పోతాం, ఆరోగ్యాన్నీ, ఆయువును, తాజా తాజాగా కనపడే ఆహార పదార్థాల మెరుపు సోయగాల వలలకు, కొద్ది కొద్దిగా మన దేహాలను విడిపోతాం' ఇది కల్తీలపై కవిత్వం పంక్తి. నిజంగా మనం కొద్ది కొద్దిగానే కోల్పోతున్నాం. ఎవ్వరమూ దీనిపై బెంగపడటం లేదు. రంధీ లేదు, రాద్ధాంతమూ లేదు. మన యోగక్షేమాల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వాలకూ దీనిపై పెద్ద పట్టింపూ లేదు. ఇంతకన్నా జాతీయ అంతర్జాతీయ, శాస్త్ర సాంకేతిక అంశాలు పెద్దవేవో వాటి కుంటాయి కదా. వాటికోసం తలమునకలై వుంటారు వారు. పోతే వ్యక్తులుగా పోతాం. వ్యవస్థ కదా ముఖ్యం అంటారు వాళ్లు. వ్యవస్థలో మనుషులుంటారో లేదో ఆ నాయక మన్యులకే తెలియాలి మరి! మొత్తానికి కల్తీ మాత్రం మన ఆహారానికి మాత్రమే పరిమితమైపోలేదు. అది ప్రభుత్వ విధానాలకు, రాజకీయాలకు, వారి చిలక పలుకులకూ ఎగబాకి ఇక అందులోంచి బయటపడలేనంతగా విస్తరించింది. కుడితిలో పడ్డ ఎలుకలా, కల్తీలో పడ్డ మనుషులమై కొట్టుకుంటున్నాము. తిండి కల్తీ, తీపి కల్తీ, మాట కల్తీ, మనసు కల్తీ, పాలు కల్తీ, నీళ్లు కల్తీ, గాలి కల్తీ, మందు కల్తీ, విందు కల్తీ, కల్తీ కానిదేమున్నది?

'స్వచ్ఛభారత్' అని ఎంత గొప్పగా గాంధీబొమ్మను వేసి పిలుపునిచ్చామో! పాపం ఆ గాంధీని చంపినట్లే స్వచ్ఛతనూ చేశాం. స్వచ్ఛత అట్లా ఉంచండి, స్వస్థత కూడా గాలికొదిలేసాం. ప్రజల ప్రాణాలంటే ఎంత తేలికయి పోయింది! ప్రజలు బతకటం కోసం, ఆరోగ్యంగా జీవించడం కోసం, ఆహారం తీసుకుంటారు. ఇక అనారోగ్య భారిన పడితే ఔషధాలను వేసుకుం టారు. ఇవి రెండూ కల్తీగా మారి పోయాక జనం ఇంకేం చేస్తారు. కొద్దికొద్దిగా కోల్పోవడం తప్ప. యూరియా, కాస్టిక్ సోడా, కూరగాయల నూనెల వంటి హానికరమైన పదార్థాలను కలిగివున్న సింథటిక్, పాలతో పాలను కల్తీ చేసాక అల్సర్లు, క్యాన్సర్లు, కిడ్నీలు పోవడాలు తప్ప ఇంకేం జరుగుతుంది! తాజాగా కూరగాయలు కనపడేందుకు సింథటిక్ షీన్‌తో, స్ప్రేలతో, సిలికాన్‌లో, ఆక్సిటోసిన్‌తో కార్బైడ్‌లతో ముంచెత్తాక, ఆరోగ్యం కుళ్లి కంపు కొట్టదూ!

సిటీ కల్చర్ మాత్రమే కాదు, ఈరోజు పట్టణాలు, ఊర్లలోకి కూడా హొటళ్లు కర్రీ పాయింట్‌లు విరివిగా వచ్చేసాయి. అందుల్లో కలర్‌ఫుల్‌గా నోరూరించే వంటకాలతో ఎన్నిరంగులు, రసాయనాలు పొట్ట నిండుత న్నాయో! సిటీ మార్కెట్లలో కూరగాయలు చూడండి నిగనిగలాడతాయి, పండ్లు అంతే! వ్యాక్స్ లేకుండా యాపిల్ దొరుకుతుందా! క్రిమ్సన్ రంగుతో పుచ్చకాయలు ఎంత ఎరుపుతో దర్శనమిస్తాయో! ఆఖరికి కొబ్బరి బోండాలకూ, చెట్లకూ సూదిమందులిచ్చాక, మన ఆరోగ్యానికిక సూదిమందు అవసరముండదు. బియ్యానికి పాలిష్, పప్పులకు రంగు, టీపొడిలో కలిసే పొడులెన్నో.., ఇక నూనెలు రసాయన సమ్మేళనాలే కదా! జంతుచర్మాల భట్టీల దందాలనెన్ని సార్లు పట్టుకోలేదు! ఇవన్నీ మీకందరికీ తెలుసు. కానీ వీటిని అరికట్టే ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తున్నట్టు? ఇవన్నీ పక్కన పెడితే, ఇంకో భయంకర విషయం ఫార్మా కంపెనీలు చేస్తున్న కల్తీ. దీని గురించి పెద్దకథే రాయొచ్చు. కానీ ఒక్క కథే చెబుతాను. కోవిడ్‌కాలంలో ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్ ఆసుపత్రులలో కరోనా లక్షణాలతో వచ్చి చేరిన రోగులకు 'రెమిడెసివిర్' అనే కాడిలా కంపెనీ మందును ఇచ్చారు. రోగులు మరింత అస్వస్థతకు గురై చనిపోవటం జరిగింది. వైద్యులు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాడటానికి ముందే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూ.హెచ్.ఓ) వాడకూడదనీ చెప్పింది. అయినా ప్రభు త్వాలు పట్టించుకోలేదు. కనీసం మన ల్యాబ్‌ల్లో పరీక్షా చేయలేదు. ఆ ఫార్మా కంపెనీపై ఎలాంటి చర్యా తీసుకోలేదు. కానీ కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ మాత్రం ఆ కంపెనీ నుంచి రూ.18 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో చందామాత్రం తీసుకున్నది. ఇదొక్కటే కాదు, అనేకమైన, ఫార్మా కంపెనీలు కల్తీ మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పును తెస్తున్నాయి. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు స్వార్థపూరితంగా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నది వాస్తవంగా కనపడుతున్న సత్యం. అంటే ఎన్నికల బాండ్లు కేవలం ఎన్నికలకు సంబంధించినవే కాదు. అవి మన జీవితాలకూ, ప్రాణాలకూ సంబంధమున్న వని గుర్తించాలి.

ఇక మన ప్రభుత్వాల అలసత్వానికి నిదర్శనంగా అంతర్జాతీయ కంపెనీలూ దేశప్రజల ఆరోగ్యాన్ని గంగలో కలుపుతున్నాయి. పసిపిల్లల ఆహార పదార్థాలను, సిర్‌లాక్ మొదలైనవి తయారు చేసే నెస్లే కంపెనీ, మన లాంటి పేద, మధ్య తరగతి దేశాల పిల్లలకు అమ్మే ఉత్పత్తుల్లో కృత్రిమ తీపిని కలిపి (యాడెడ్ సుగర్) సరఫరా చేస్తోంది. ఇది పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వివక్షతేమంటే, యూరప్‌కు అమ్మే ఉత్పత్తిలో యాడెడ్ సుగర్‌ను జోడించడం లేదు. మరి ప్రభుత్వం భావితరాల ఆరోగ్యాన్ని గాలికొదిలేసిందా! ఎవరు అడ్డుకట్టవేయాలి? పాలకులకు బాధ్యత లేదా? ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలే ప్రశ్నించాలి.ప్రభుత్వాలను నిలదీయాలి.